
**NATIONAL INFORMATICS CENTRE**
Telangana State Centre,
Hyderabad

# Launch of "TS-eMINING" MOBILE APPLICATION for Department of Mines & Geology, Govt. of Telangana

eMining Division, National Informatics Centre (NIC), Telangana developed a Mobile Application "TS-eMining" for the Department of Mines & Geology, Government of Telangana which is an effective and integrated mineral transport solution which provides access to all the stake holders related to mineral transport services like online verification of transit form, transit pass, road inspection etc.

TS-eMining App was officially launched on 30-09-2023 at B.R. Ambedkar Telangana State Secretariat by Sri P Mahender Reddy Hon'ble Minister for Mines & Geology and Information and Public Relations (I&PR) in the presence of Smt A Santhi Kumari, IAS Chief Secretary to the Government of Telangana, Smt P Katyayani Devi, IAS Director of Mines & Geology and eMining Team of NIC Telangana.




From left to right : Smt A Santhi Kumari, IAS Chief Secretary to the Government of Telangana, Sri P Mahender Reddy Hon'ble Minister for Mines & Geology and Information and Public Relations (I&PR), Smt P Katyayani Devi, IAS Director of Mines & Geology and eMining Team of NIC Telangana


Shri Ajay Madhukar Joshi, DDG & State Informatics Officer, Telangana State Centre appreciated eMining Team for the continuous efforts and timely delivery.


**The mobile app facilitates inspection of minerals during transportation by vehicles:**

- TS-eMining Mobile App serves the field officers at District level (Assistant Director's, Assistant Geologist's, Technical Assistant's, Royality Inspector's) to verify the validity of the transit forms/passes, sand way bills, Brick Transportation etc., issued by the department.
- In case of unauthorized mineral transportation detection, the Mobile App facilitates auto calculation of statutory payments based on the quantity, type and variety of mineral the Payment Link is sent through SMS to the owner of the vehicle to pay penalty online.
- It provides online payment facility for the penalty imposed due to non-availability of passes or excess quantity that being transported.
- Owners/ defaulters shall be communicated through SMS and avoid manual handling of cash by the officers in the field.
- Online Receipts and Reports shall be viewed and verified by the concerned authorities.


## Mobile APP Screen Shots







TS-eMining Mobile App is robust and dynamic in nature, being enriched continuously with new functionalities that empowered by latest technology and standard practices. The Mobile App was tested live at Rangareddy District on Pilot basis after providing hands on training to the staff of the department. Several changes were incorporated as per the feedback received from the Department of Mines and Geology and implemented later in Sangareddy & Karimnagar Districts. It is under final roll- out across the state of Telangana.

**Pictures from Rangareddy District during LIVE Pilot Implementation of Mobile APP.**





## Mobile APP Training for Sangareddy & Karimnagar District Officials and Staff:





## Press Clippings:

మన తెలంగాణ 1
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం



### అక్రమాల నివారణకు యాప్

**మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**మనతెలంగాణ**/హైదరాబాద్ : మరింత పారదర్శకతతో గనులు, భూగర్భ వనరుల శాఖలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ మైనింగ్ మొబైల్ యాప్ దోహదం చేస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయ భవనంలో సిఎస్ శాంతికుమారి, గనుల శాఖ డిఎం కాత్యాయనిదేవిల తో కలిసి తెలంగాణ ఈ మైనింగ్ మొబైల్ యాప్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గనులు, భూగర్భ వనరుల శాఖ, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం (ఎన్ఐసి) సంయుక్తంగా ఈ మొబైల్ యాప్‌ను అభివృద్ధి పరిచినట్లు చెప్పారు. ఈ మైనింగ్ యాప్‌తో గనులు, ఇటుక, ఇసుక రవాణా జరిగినప్పుడు రవాణా వాహనాలను తనిఖీ చేసి ట్రాన్సిస్ట్ ఫామ్, ట్రాన్సిస్టర్ అనుమతులు ఉన్నాయా లేవా అని అంశాలను ఆన్‌లైన్‌లో వెంటనే సిబ్బంది తెలుసుకోవచ్చని తెలిపారు. అక్రమ రవాణా, అనుమతులు లేకుండా కానీ, అనుమతులు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా అధిక మోతాదులో రవాణాకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకొని, జరిమాన విధించి ఆ సమాచారాన్ని వాహన యజమానికి ఆన్‌లైన్ పద్ధతిలో లింక్ ద్వారా పంపించి వెంటనే జరిమానాను వసూలు చేసేందుకు సిబ్బందికి, అలాగే చెల్లించేందుకు వాహన యజమానికి వెసులుబాటు ఉంటుందని అన్నారు. డీలర్లు, లీజు హోల్డర్లు ఖనిజ రవాణాలో ఆన్‌లైన్ ద్వారా తమ రవాణా చేసుకునేందుకు శాఖా పరమైన అనుమతుల నిర్ధారణ సైతం తెలుసుకోవచ్చని అన్నారు. తనిఖీలు నిర్వహించే గనుల శాఖ ఏడిలు, అసిస్టెంట్ జువాలజిస్టులు, టెక్నీషియన్లు, రాయల్టీ ఇన్స్పెక్టర్లకు వాహనాల తనిఖీ చాలా సులభం అవుతుందని వెల్లడించారు. ఈ మైనింగ్ మొబైల్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు వెంటనే తీసుకోవడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుందని చెప్పారు. ఇసుక, ఇటుక, ఖనిజాల అక్రమ రవాణాలో పారదర్శకతకు ఎంతో తోడ్పడుతుందని, దేశంలోనే ఎక్కడలేని విధంగా అభివృద్ధిపరిచే దశలో ఉందని మంత్రి మహేందర్ రెడ్డి వెల్లడించారు.

V6 NEWS వెలుగు

ఈ-పేపర్

## మైనింగ్ యాప్‌తో అక్రమాలకు చెక్ : పట్నం మహేందర్ రెడ్డి

హైదరాబాద్ October 1, 2023




**హైదరాబాద్, వెలుగు :** టీఎస్ ఈమైనింగ్ మొబైల్ యాప్ ను మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం సెక్రటేరియేట్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కొత్త యాప్ ద్వారా గనులు, ఇసుక, ఖనిజ రవాణా తనిఖీలు, అక్రమార్కులకు అడ్డుకట్ట వేయవచ్చని మంత్రి తెలిపారు. ఈ – చలాన్ పద్ధతితో జరిమానాలను ఆన్లైన్లో వసూలు చేసేందుకు వీలుంటుందన్నారు.

పారదర్శకత, వెంటనే రుసుము వసూలు చేయడానికి అనుమతులు ఇవ్వవచ్చునని చెప్పారు. యాప్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ, జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం (ఎన్ఐసీ) హైదరాబాద్ సంయుక్తంగా డెవలప్‌మెంట్ చేశారు. కార్యక్రమంలో సీఎస్ శాంతి కుమారి, డీఎంజీ కాత్యాయినీ దేవి పాల్గొన్నారు.

Hashtag U

Trending | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

## E-mining App: అక్రమాల నివారణకు ఈ-మైనింగ్ మొబైల్ యాప్: మంత్రి మహేందర్ రెడ్డి

ఈ మైనింగ్ మొబైల్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు వెంటనే తీసుకోవడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుంది.

Written By: Balu J

Publish Date - September 30, 2023 / 02:38 PM IST



E Mining

గనులు భూగర్భ వనరుల శాఖలో మరింత పారదర్శకతను పెంచుతూ అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ మైనింగ్ మొబైల్ యాప్ దోహదం చేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయ భవనంలో సిఎస్ శాంతి కుమారి, గనుల శాఖ డీఎం జి పి. కాత్యాయని దేవి లతో కలిసి తెలంగాణ ఈ – మైనింగ్ మొబైల్ యాప్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గనులు, భూగర్భ వనరుల శాఖ మరియు హైదరాబాద్ లోని జాతీయ సమాచార విజ్ఞాన కేంద్రం (ఎన్ఐసి) సంయుక్తంగా ఈ మొబైల్ యాప్ను అభివృద్ధి పరిచినట్లు చెప్పారు.

ఈ మైనింగ్ ఆప్ తో గనులు, ఇటుక, ఇసుక రవాణా జరిగినప్పుడు రవాణా వాహనాలను తనిఖీ చేసి ట్రాన్సిట్ ఫామ్, ట్రాన్సిట్ అనుమతులు ఉన్నాయా లేవా అని అంశాలను ఆన్లైన్లో వెంటనే సిబ్బంది తెలుసుకోవచ్చని తెలిపారు. అక్రమ రవాణా, అనుమతులు లేకుండా కానీ, అనుమతులు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా అధిక మోతాదులో రవాణాకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకొని, పెనాల్టీ విధించి ఆ సమాచారాన్ని వాహన యజమానికి ఆన్లైన్ పద్ధతిలో లింక్ ద్వారా పంపించి వెంటనే పెనాల్టీ వసూలు చేసేందుకు సిబ్బందికి, అలాగే చెల్లించేందుకు వాహన యజమానికి వెసులుబాటు ఉంటుందని అన్నారు. డీలర్లు మరియు లీజు హోల్డర్లు ఖనిజ రవాణాలో ఆన్లైన్ ద్వారా తమ రవాణా చేసుకునేందుకు శాఖా పరమైన అనుమతుల నిర్ధారణ సైతం తెలుసుకోవచ్చని అన్నారు.

అలాగే తనిఖీలు నిర్వహించే గనుల శాఖ ఏడీలు, అసిస్టెంట్ జియాలజిస్టులు, టెక్నీషియన్లు, రాయల్టీ ఇన్స్పెక్టర్లకు వాహనాల తనిఖీ చాలా సులభం అవుతుందని వెల్లడించారు. ఈ మైనింగ్ మొబైల్ యాప్ ద్వారా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు వెంటనే తీసుకోవడంతో పాటు పారదర్శకత మరింత పెరుగుతుందని చెప్పారు. ఇసుకతో పాటు ఇటుక, ఖనిజాల అక్రమ రవాణాలో పారదర్శకతకు ఎంతో తోడ్పడుతుందని, దేశంలోనే ఎక్కడలేని విధంగా అభివృద్ధిపరిచే దశలో ఉందని మంత్రి మహేందర్ రెడ్డి వెల్లడించారు.

DD News - Telangana: Video Link: https://www.youtube.com/watch?v=y_A3FsTaqSE